క్లుప్తంగా

హెచ్ఐవీపై అప్రమత్తంగా ఉండాలి



అవగాహన కల్పిస్తున్న డాక్టర్ దేవేంద్రరెడ్డి

ఇచ్ఛాపురం టౌన్: హెచ్ఐవీపై ప్రతీ ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ దేవేంద్రరెడ్డి సూచించారు. స్థానిక బస్టాండ్ జంక్షన్‌లో హెచ్ఐవీ, ఎయిడ్స్ వ్యాధిపై గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెచ్ఐవీ సోకే విధానంపై ప్రజలకు వివరించారు. ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలని, వ్యాధిగ్రస్తులపై వివక్షత చూపించకూడదన్నారు. అనంతరం సూర్యకుమారి కళా జాత బృందం ప్రదర్శన ఇచ్చారు. కార్యక్రమంలో ఐసీటీసీ కౌన్సిలర్ రాజశేఖర్, మాధవరావు, రవికుమార్, జయలక్ష్మి, జయప్రకాష్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

చర్చిల అభివృద్ధికి సహకరించుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న పత్రి అన్వేష్

సోంపేట: చర్చిల్లో ఉన్న సమస్యలు పరిష్కరించుకుని, అభివృద్ధికి పరస్పరం సహకరించుకోవాలని పలువురు పాస్టర్లు సూచించారు. పట్టణంలోని ఆంధ్రా బాప్టిస్టు చర్చిలో దైవ సేవకులు, నాయకుల సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ రాష్ట్ర క్రిస్టియన్ సెల్ జనరల్ సెక్రటరీ పత్రి అన్వేష్ మట్లాడుతూ చర్చిల అభివృద్ధికి సలహాలు, సూచనలు అందజేశారు. అనంతరం కిడ్నీ రోగులకు ఆర్థిక సాయాన్ని అందించారు. కార్యక్రమంలో పాస్టర్లు జాషువా, బిషప్ ఇజ్రా, భీమ్ బెహరా, ఆనంద్, కిరణ్, శేఖర్ పాల్గొన్నారు.

కార్డన్ సెర్చ్

ఇచ్ఛాపురం రూరల్: మండలంలోని బాలకృష్ణాపురం గ్రామంలో ఇచ్ఛాపురం రూరల్ ఎస్ఐ ఈ.శ్రీనివాస్ ఆధ్వర్యంలో కార్డన్ సెర్చ్ గురువారం నిర్వహించారు. దీనిలో భాగంగా ఎటువంటి ధ్రువపత్రాలు లేని 12 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం గ్రామంలోని సమస్యలపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలందరూ వివాదాలకు దూరంగా ఉండాలని, ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో కవిటి ఎస్ఐ రవివర్మ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ అవసరం

ఇచ్ఛాపురం: విద్యార్థుల ఆరోగ్యంపై తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు ప్రత్యేక శ్రద్ధ అవసరమని మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఉపేంద్ర అన్నారు. మున్సిపాలిటీలోని పంజావీధి ప్రాథమిక పాఠశాల ఆవరణం, వార్డులో మున్సిపల్ సిబ్బంది, సచివాలయ శానిటరీ సిబ్బంది సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమాలు గురువారం నిర్వహించారు. విద్యార్థులు తినేముందు తప్పకుండా చేతులను శుభ్రపరుచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వార్డు సచివాలయ శానిటరీ సెక్రటరీ రాజేష్, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సూపర్ సిక్స్ అన్నారు.. డకౌట్ అయ్యారు



చంద్రబాబు మోసాలను వివరిస్తున్న పేరాడ తిలక్ తదితరులు

సంతబొమ్మాళి: కూటమి నాయకులు ఎన్నికలకు ముందు సూపర్ సిక్స్ అంటూ హామీలు ఇచ్చి.. అధికారంలోకి వచ్చాక అమలు చేయకుండా డకౌట్ అయ్యారని వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త పేరాడ తిలక్ అన్నారు. మండలంలోని బోరుభద్ర, కాకరాపల్లి పంచాయతీల్లో వైఎస్సార్‌సీపీ మండల పార్టీ అధ్యక్షుడు బి.మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ – మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా తిలక్ మాట్లాడుతూ.. హామీలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతుంటే.. ప్రతిపక్ష నాయకులపై కక్ష సాధింపు చర్యలకు దిగుతోందని మండిపడ్డారు. తప్పుడు కేసులకు భయపడే ప్రసక్తి లేదని, ప్రతీ కార్యకర్తకూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు కెల్లి జగన్నాయకులు, వైఎస్సార్‌సీపీ నాయకులు మేరుగు అప్పారావు, ముద్దపు కృష్ణారావు, అప్పారావు, చింతాడ చిన్నారావు, బసుకల సీతారాం, ముద్దపు ఆనంద్, సుగు రామిరెడ్డి, నక్క భీమారావు, జోగి రాములమ్మ, రెయ్య ప్రసాద్‌రెడ్డి, జీరు బాబూరావు, మార్పు నాగభూషణరావు, అంగ మల్లేషు, సురాడ రాజారావు, సిమ్మ సోమేష్, సక్కెట్ల నరేష్, అట్టాడ అప్పలనాయుడు, పల్లి శివ, పీస పాపారావు, బర్ల రమణ, పంగ రామయ్య, కొన్న శ్రీరాములు, కళింగపట్నం నాగరాజు, టి.మణికంఠరెడ్డి, వాడరేవు సింహాచలం పాల్గొన్నారు.

మోసం చంద్రబాబు నైజం

మందస: ప్రజలను మోసం చేయడం చంద్రబాబు నైజమని వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నారు. మండలంలోని వి.జి.పురం గ్రామంలో బాబు ష్యూరిటీ – మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో సూపర్ సిక్స్ అంటూ ఊదరగొట్టిన కూటమి నాయకులు, ఇప్పుడు వాటిని అమలు చేయలేక ఆపసోపాలు పడుతున్నారని దుయ్యబట్టారు. తల్లికి వందనం పథకం కూడా పూర్తిస్థాయిలో అందించలేదని మండిపడ్డారు. గ్రామ సర్పంచ్ కర్రి గోపాల్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు దల్లి జానికిరావు, ఎంపీపీ డొక్కరి దానయ్య, పార్టీ నాయకులు చింతాడ గణపతి, జిల్లా పార్టీ కార్యదర్శి అగ్గున సూర్యారావు, దుంపల వైకుంఠరావు, సిందిరి జగన్, గిన్ని తిరుపతిరెడ్డి, కంచి బెహర, తనగాన వెంకటరావు, తనగాన హరికృష్ణ, గొలుసు చంద్రశేఖర్, మద్దిల రామారావు, శనాపతి దివ్య, సుగ్గు కోటి తదితరులు పాల్గొన్నారు. అలాగే భోగాపురం గ్రామంలోనూ బాబు ష్యూరిటీ – మోసం గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ సారీ రంజిత చౌదరి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు దల్లి జానికిరావు, అగ్గున సూర్యారావు, బేసి సురేష్, జోగేంద్ర, జీవన్‌రావు, అగ్గున కిరణ్, అగ్గున బాబురావు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా కొంకడాపట్టి గ్రామంలో సర్పంచ్ మజ్జి కుమార్ చంద్ర ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమంలో ఎంపీపీ డొక్కరి దానయ్య, చింతాడ గణపతి, నాగేశ్వర బృందావన్, గౌడ కురా, కోదండ, ఎలియా, సిమాన్ తదితరులు పాల్గొన్నారు.



మందస: క్యూ ఆర్ కోడ్ పోస్టర్లు ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

కూటమి నాయకులను నిలదీద్దాం

నందిగాం: ఇచ్చిన హామీలు అమలు చేయని కూటమి నాయకులను నిలదీద్దామని ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి యర్ర చక్రవర్తి పిలుపునిచ్చారు. మండలంలోని దిమిలాడ, ఉయ్యాలపేట, బడగాం, కొత్తగ్రహారం తదితర గ్రామాల్లో ఆయా పంచాయతీల సర్పంచ్‌లు బొంగి హనుమంతురావు, దీర్ఘాశి కృష్ణారావు, శాంతారావు, శేషగిరిల ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ – మోసం గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమాల్లో పార్టీ మండల అధ్యక్షుడు తమిరె పాల్గుణరావు, జడ్యాడ జయరాం, బాలక మధుసూదనరావు, సర్లాన బైరాగి, తమిరె రాజు, అంబోడి విష్ణు, పొందల లచ్చయ్య, బాలక ప్రభాకర్, బొంగి మోహనరావు తదితరులు పాల్గొన్నారు.



మందస: భోగాపురం గ్రామంలో...



నందిగాం: దిమిలాడ గ్రామంలో...



సోంపేట: జింకిభద్రలో క్యూ ఆర్ కోడ్ పోస్టర్లు ఆవిష్కరిస్తున్న పిరియా విజయ తదితరులు

కూటమి పాలనలో భరోసా కరువు

ఇచ్ఛాపురం రూరల్: కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజలకు భరోసా కరువయ్యిందని జెడ్పీ చైర్‌పర్సన్, వైఎస్సార్‌సీపీ ఇచ్ఛాపురం నియోజకవర్గ సమన్వయకర్త పిరియా విజయ అన్నారు. మండలంలోని కొళారీ గ్రామంలో బాబు ష్యూరిటీ – మోసం గ్యారెంటీ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల సమయంలో సూపర్ సిక్స్ హామీలను ఇచ్చిన చంద్రబాబు, వాటిని అమలు చేయాలంటే భయంగా ఉందని అనడం, ఇప్పుడు జిల్లా మంత్రి అచ్చెన్నాయుడు ఆడబిడ్డ నిధి ఇవ్వాలంటే రాష్ట్రాన్ని అమ్ముకోవాల్సిందేనని చెప్పడం ప్రజలను మోసం చేయడమేనని దుయ్యబట్టారు. కూటమి ప్రభుత్వం వచ్చాక నిత్యావసర సరుకుల ధరలు, విద్యుత్ చార్జీలు అమాంతంగా పెరిగిపోయాయని పేర్కొన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు పాతిర్ల రాజశేఖరరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ బోర పుష్ప, నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ యువజన విభాగ అధ్యక్షుడు నర్తు ప్రేమ్‌కుమార్, సర్పంచ్ దుక్క ధనలక్ష్మి, వైస్ ఎంపీపీ దువ్వు వివేకానందరెడ్డి, పార్టీ రాష్ట్ర ఎస్సీసెల్ కార్యదర్శి సల్ల దేవరాజు, మాజీ ఎంపీపీ కారంగి మోహనరావు పాల్గొన్నారు.

సోంపేటలో...

మండలంలోని బెంకిలి, జింకిభద్ర పంచాయతీల పరిధిలో బాబు ష్యూరిటీ – మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్, జెడ్పీటీసీ తడక యశోదతో కలిసి జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అన్నివర్గాల ప్రజలను మోసం చేసిందని దుయ్యబట్టారు. గ్రామాల్లో టీడీపీ నాయకులను ప్రశ్నించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీడాప్ మాజీ చైర్మన్ సాడి శ్యాంప్రసాద్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు శిలగాన భాస్కరరావు, సర్పంచ్‌లు తడక జోగారావు, తామాడ పద్మావతి, ఎంపీటీసీలు పొడుగు కామేష్, ధర్మారావు, పార్టీ నాయకులు సాహుకారి జాని, అనంత్, కోట రాజు, మద్దు వాసు, మద్దు లోకనాథ, ఎన్ని అజయ్, పోకల హేమరాజు, టి.షణ్ముఖరావు, కోట యర్రమ్మ, పి.మల్లేశ్వరరావు, పోకల బాబూరావు, పి.రామారావు, లక్ష్మణ్, ఎం.దుర్యోధన, ఎం.గున్నయ్య తదితరులు పాల్గొన్నారు.



ఇచ్ఛాపురం రూరల్: మహిళలకు చంద్రబాబు మోసాలు వివరిస్తున్న పిరియా విజయ

ఏడాది పాలన మోసాలమయం

కంచిలి: చంద్రబాబు ఏడాది పాలన మోసాలమయమని ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు ఇప్పిలి లోలాక్షిలు ధ్వజమెత్తారు. మండలంలోని ఎక్కల పంచాయతీ పరిధిలో బాబు ష్యూరిటీ – మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కూటమి ప్రభుత్వం ఏడాది కాలంగా ప్రజలను మభ్యపెడుతోందని దుయ్యబట్టారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనా ఇంకా అన్నదాత సుఖీభవ ఇవ్వకుండా రైతులను మోసగించడం సరికాదన్నారు. అనంతరం ప్రజలకు రీ కాలింగ్ చంద్రబాబు మ్యానిఫెస్టో క్యూ ఆర్ కోడ్ పోస్టర్లను అందజేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయరావు, స్థానిక నేత రంగాల శ్రీనివాస్, మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు దుర్గాసి ధర్మారావు, లడ్డుకేశవపాత్రో, జేసీఎస్ మండల కన్వీనర్ కొణపల సురేష్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు తలగాన తిరుపతిరావు, పార్టీ ప్రధాన కార్యదర్శి మద్దు వెంకటరావు, నియోజకవర్గ ఐటీ విభాగం అధ్యక్షుడు బెందాళం శోభన్‌బాబు, నియోజకవర్గ పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షుడు పలికల జయరాం, మండల పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు మద్దు అభియాదవ్ తదితరులు పాల్గొన్నారు.



కంచిలి: ప్రజలకు క్యూ ఆర్ కోడ్ పోస్టర్లు అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

చంద్రబాబు మోసాలను నిలదీయండి

టెక్కలి: ఎన్నికల హామీలను అమలు చేయకుండా ప్రజలను మభ్యపెడుతున్న సీఎం చంద్రబాబు మోసాలను నిలదీయాలని వైఎస్సార్‌సీపీ మండల పార్టీ అధ్యక్షుడు హనుమంతు వెంకటేశ్వరరావు, జిల్లా అధికార ప్రతినిధి సత్తారు సత్యంలు కోరారు. మండలంలోని రావివలస, తొలుసూరుపల్లి, భగవాన్‌పురం తదితర పంచాయతీ ల్లో బాబు ష్యూరిటీ – మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు కె.అజయ్, ఆర్.మురళీరెడ్డి, సర్పంచ్ సర్లాన బాలకృష్ణ, ఎస్.సుధాకర్, బసవల గోపాల్, కె.సూర్యం, బి.రాజేష్ పాల్గొన్నారు.

కోటబొమ్మాళిలో...

మోసకారి మాటలతో ఎన్నికలకు ముందు ప్రజలను చంద్రబాబు మభ్యపెట్టారని కోటబొమ్మాళి ఎంపీపీ రోణంకి ఉమా మల్లయ్య సూచించారు. కోటబొమ్మాళి మండలంలోని గంగరాం, లఖందిడ్డి, యలమంచిలి పంచాయతీల్లో గురువారం బాబు ష్యూరిటీ – మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్ సిక్స్ మోసాలను ప్రజలకు వివరించారు. అలాగే గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ పాలనలో ప్రజలకు చేసిన మంచిని గుర్తు చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ఎస్.హేమసుందర్‌రాజు, జిల్లా ఉపాధ్యక్షుడు అన్నెపు రామారావు, నాయకులు బి.వెంకటరమణ, పి.వెంకట్రావు, కె.రామరాజు, ఎన్.సత్యరాజ్, జి.సోమేశ్వరరావు, బి.అప్పన్న, హెచ్.గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.



రావివలసలో క్యూ ఆర్ కోడ్ పోస్టర్లు ఆవిష్కరిస్తున్న దృశ్యం



కోటబొమ్మాళి మండలం గంగరాం గ్రామంలో ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

ప్రజలకు చంద్రబాబు వెన్నుపోటు

కాశీబుగ్గ: ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా సీఎం చంద్రబాబునాయుడు ప్రజలకు వెన్నుపోటు పొడిచారని వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నారు. పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ 3వ వార్డులోని జయరామచంద్రపురం, పెంటిపద్ర గ్రామాల్లో బాబు ష్యూరిటీ – మోసం గ్యారెంటీ కార్యక్రమం గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు శిష్టు గోపీ, మున్సిపల్ వైస్ చైర్మన్ బోర బుజ్జి, కౌన్సిలర్ గుజ్జ జోగారావు, సవర సోమేశ్వరరావు, నాయకులు పీవీ సతీష్, తూముల శ్రీనివాసరావు, పోతనపల్లి హరిప్రసాద్, మార్పు రాము, సనపల సింహాచలం, బెల్లాల శ్రీనివాసరావు, దున్న సత్యం, పిచ్చుక అజయ్, బమ్మిడి సంతోష్, కొంచాడ రాజాశ్రీకాంత్, మల్లా సురేష్‌కుమార్, బిరాటి వల్లభరావు, రంది రాజారావు, సిందిరి నరేష్, కుమ్మరి బోగేష్ తదితరులు పాల్గొన్నారు.



జయరామచంద్రపురంలో పోస్టర్ల ఆవిష్కరణలో వైఎస్సార్‌సీపీ నాయకులు

ప్రభుత్వ మోసాలు ప్రజలకు వివరిద్దాం

వజ్రపుకొత్తూరు: ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం చేసిన మోసాలను ప్రజలకు వివరిద్దామని వైఎస్సార్‌సీపీ జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు ఉప్పరపల్లి ఉదయ్‌కుమార్, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు మద్దిల హరినారాయణ పిలుపునిచ్చారు. మండలంలోని పూడి జగన్నాథపురం గ్రామంలో బాబు ష్యూరిటీ – మోసం గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి దువ్వాడ మధుకేశవరావు, జిల్లా యువజన విభాగం కార్యదర్శి దున్న బాలరాజు, నియోజకవర్గ గ్రీవెన్స్ విభాగం నేత ఇరోతు హేమంతరాజు, ఎంపీటీసీ సభ్యుడు కారి వెంకటరావు, యూఆర్‌కేపురం సర్పంచ్ చింత హేమారావు, రెయ్యిపాడు సర్పంచ్ బత్సల ధర్మారావు, పార్టీ మండల కార్యదర్శి గొరకల విశ్వనాథం, పార్టీ క్రియాశీలక నేతలు డి.ఉమామహేశ్వరరావు, లక్ష్మీనారాయణ, గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.



పూడి జగన్నాథపురంలో పోస్టర్లు ఆవిష్కరిస్తున్న దృశ్యం

సిబ్బంది కొరతతో ఇబ్బంది



ఉద్దానంలో జీడి పిక్కలు అమ్ముతున్న రైతులు

- తూనికలు, కొలతల శాఖలో సిబ్బంది కొరత
- 14 మండలాలకు ఒక్కరే అధికారి
- తనిఖీలు నామమాత్రం
- మోసపోతున్న వినియోగదారులు

పలాస:

తూనికలు, కొలతల్లో వినియోగదారులకు జరుగుతున్న మోసాలను అరికట్టాల్సిన ఆ శాఖ కార్యాలయం అధికారులు సిబ్బంది కొరతను ఎదుర్కొంటున్నారు. పలాస కేంద్రంగా కాశీబుగ్గ ఎంపీడీవో కార్యాలయం రోడ్డులో తూనికలు, కొలతలు శాఖ కార్యాలయం ఉంది. ఇచ్ఛాపురం నుంచి కోటబొమ్మాళి వరకు మొత్తం 14 మండలాలకు ఒక్కరే అధికారి ఇక్కడ పనిచేస్తున్నారు. అదికూడా ఇన్‌చార్జి అవ్వడం వలన వినియోగదారులకు సక్రమంగా సేవలు అందడం లేదు. గతంలో ఇక్కడ పనిచేసిన టి.శ్రీధర్ అనే అధికారి అవినీతి నిరోధక శాఖ వలలో చిక్కాడు. దీంతో అతను సస్పెన్షన్‌కు గురయ్యాడు. దీంతో పలాస డివిజనల్ అధికారిగా ఎ.బలరాంకృష్ణ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఇతను ఇన్‌చార్జి కావడంతో శ్రీకాకుళం నుంచి రాకపోకలు సాగిస్తున్నారు. ఇకపోతే ఈ కార్యాలయంలో ఒక గుమస్తా మాత్రమే ఉంటున్నారు.

మోసపోతున్న వినియోగదారులు

సంబంధిత అధికారి ప్రతిరోజూ ఏదో ఒక మండలానికి వెళ్లి తనిఖీలు నిర్వహించాల్సి ఉంటుంది. ముఖ్యంగా కిరాణా దుకాణాలు, సంతలు, మటన్, చికెన్ దుకాణాలు, జీడి పరిశ్రమల్లో కాటాలు పరిశీలించాలి. ఒకవేళ సరిగా లేకపోతే అపరాధ రుసుములు విధించి కేసులు నమోదు చేయాలి. అయితే ఇన్‌చార్జి అధికారి కావడం వలన వారానికి ఒకటి రెండుసార్లు అతను వచ్చి వెళ్తుంటారు. దీంతో వీటిపై తగిన నిఘా లేకపోవడం వల్ల వినియోగదారులు మోసాలకు గురవుతున్నట్లు తెలుస్తోంది. ఎలక్ట్రానిక్ వేయింగ్ మిషన్లు రావడం వల్ల మరిన్ని మోసాలు జరుగుతున్నాయని వినియోగదారుల నుంచి ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా జీడి పరిశ్రమల్లో ఈ మోసాలు అధికంగా జరగుతున్నాయని గుసగుసలు వినిపిస్తున్నాయి. ముందుగా ఈ వేయింగ్ మిషన్లను లీటరు మోడ్‌లో పెడుతున్నారని, దీంతో వ్యాపారులు వారు అనుకున్నట్లుగా రైతుల నుంచి జీడి పిక్కలను కొనుగోలు చేసేటప్పుడు అదనంగా ఒక బస్తా వద్ద నాలుగైదు కేజీల పిక్కలు దోచుకుంటున్నారని ఆరోపిస్తున్నారు. కొన్నిసార్లు గ్రామాల్లో ప్రజలు పట్టుకున్న సంఘటనలు కూడా ఉద్దానం ప్రాంతంలో ఉన్నాయి. ఇటీవల విజిలెన్స్ అధికారులతో కలిసి తూనికలు, కొలతల శాఖ అధికారులు మందస, వజ్రపుకొత్తూరు మండలాల్లోని జీడి పరిశ్రమలను పరిశీలించగా కాటాల్లో తేడాలు బయటపడ్డాయి. ప్యాకింగ్ లైసెన్సులు లేకపోవడం, కాటాలకు షీల్స్ లేకపోవడం, తూకాల్లో తేడాలు ఉన్నట్లు గుర్తించి ఆరు కేసులు నమోదు చేశామని పలాస తూనికలు కొలతల శాఖ అధికారి బలరాంకృష్ణ చెప్పారు. అందువలన నిరంతరం పర్యవేక్షించాలని ప్రజలు కోరుతున్నారు.

పర్యవేక్షణ కొరవడింది



తూనికలు, కొలతలు శాఖ అధికారుల పర్యవేక్షణ కొరవడింది. పలాస పట్టణంలో చెక్ చేయని తూనిక రాళ్లు (గుండ్లు) ఇప్పటికీ దర్శనమిస్తున్నాయి. ప్యాకేజీ వస్తువులపై ధర, ఎక్స్‌పైర్ తేదీ తదితర వివరాలు లేకుండా అమ్మకాలు జరుగుతున్నాయి. అధికారులు ప్రజారోగ్యాలను రక్షించాలి. ప్రజలకు తగిన సలహాలు సూచనలు ఇవ్వాలి

– ఎల్.వెంకటాచలం, ఉపాధ్యక్షుడు, రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమైక్య పలాస

తేడాలు జరుగుతున్నాయి



గ్రామాల్లో కాటాల్లో తేడాలు జరగుతున్నాయి. ఉద్దానం ప్రాంతంలో జీడి పిక్కల అమ్మకాలు జరిగినప్పుడు ఎక్కువగా రైతులు ఈ మోసాలు బారినపడుతున్నారు. అధికారులు వీటిపై దృష్టి సారించాలి. ఏ వస్తువు కొన్నా ఎక్కడ కొన్నా వినియోగదారుడే ఈ మోసాలకు గురవుతున్నాడు. ప్రజలను ఈ విషయంలో అప్రమత్తత చేయాలి. అందుకు అధికారులు కృషి చేయాలి.

– తెప్పల అజయ్‌కుమార్, జీడి రైతాంగ కమిటీ కన్వీనర్, పలాస

పరామర్శ

సోంపేట: మండలంలోని జింకిభద్ర గ్రామంలో ఇటీవల పాము కాటుకు గురైన పోకల హేమరాజును జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ గురువారం పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆమెతో పాటు సీడాప్ మాజీ చైర్మన్ సాడి శ్యాంప్రసాద్ రెడ్డి, ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్, జెడ్పీటీసీ తడక యశోద, సర్పంచ్‌లు తడక జోగారావు, తామాడ పద్మావతి తదితరులు ఉన్నారు.

కంచిలి: మండల కేంద్రం కంచిలికి చెందిన వైఎస్సార్‌సీపీ సీనియర్ కార్యకర్త కొత్తకోట ఉమాపతి ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. దీంతో ఆయనను స్థానిక ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి గురువారం పరామర్శించారు. ఆయనతో పాటు మండల పార్టీ అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయరావు, మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు దుర్గాసి ధర్మారావు, మండల జేసీఎస్ కన్వీనర్ కొణపల సురేష్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు తలగాన తిరుపతిరావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మద్దు వెంకటరావు, నియోజవర్గం ఐటీ విభాగం అధ్యక్షుడు బెందాళం శోభన్‌బాబు, మండల పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు మద్దు అభియాదవ్ ఉన్నారు.

పంట కాలువలకు మరమ్మతులు

ఇచ్ఛాపురం రూరల్: సాగునీటికి ఆధారమైన చెరువులు, పంట కాలువలు మరమ్మతులకు నోచుకోవడం లేదంటూ గురువారం సాక్షి దినపత్రికలో ప్రచురితమైన 'కళతప్పిన చెరువులు' కథనానికి అధికారులు స్పందించారు. ఈ మేరకు తక్షణమే ఉపాధి హామీ పథకం ద్వారా చెరువుల్లో పూడిక తీత, పంట కాలువలకు మరమ్మతులు చేపట్టారు.

సాక్షి ఎఫెక్ట్...



పంట కాలువల మరమ్మతులు చేపడుతున్న దృశ్యం

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించాలి

సోంపేట: ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించాలని ఎమ్మెల్యే బి.అశోక్ సూచించారు. పట్టణంలోని వ్యవసాయ కార్యాలయంలో నాలుగు మండలాల వ్యవసాయ, ఉద్యానవన సహాయకులకు 3 రోజుల పాటు నిర్వహించనున్న ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయం వలన కలిగే లాభాలను వివరించారు. అనంతరం బారువ గ్రామంలో రైతులకు జీడి మొక్కలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్టు మేనేజర్ పూజారి సత్యనారాయణ, శిక్షకులు గోవిందరెడ్డి, వ్యవసాయ సహాయ సంచాలకులు భవానీశంకర్, వ్యవసాయాధికారులు బి.నర్సింహమూర్తి, పి.శ్రీదేవి, ఉద్యానశాఖాధికారి మాధవీలత తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే అశోక్

సేవలతోనే ఉద్యోగులకు గుర్తింపు

వజ్రపుకొత్తూరు రూరల్: విధి నిర్వహణలో చేసిన సేవలతోనే ఉద్యోగులకు సమాజంలో గుర్తింపు లభిస్తుందని వ్యక్తలు పేర్కొన్నారు. మండలంలోని పల్లిసారథి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహించి బదిలీ అయిన ఉపాధ్యాయులు ఎల్.మాధవరావు, ఎం.వెంకటరావులను పాఠశాలలో ఉపాధ్యాయ సిబ్బంది, గ్రామస్తులు గురువారం సన్మానించారు. కార్యక్రమంలో హెచ్ఎం వై.కాంతారావు, సర్పంచ్ బత్తిని కుసుమ, హేమంతరావు, పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ దున్న కవిత తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమానికి వితరణ

కంచిలి: మండలంలోని మండపల్లి గ్రామంలో సీతయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వృద్ధాశ్రమానికి సోంపేట మండలం మామిడిపల్లి గ్రామానికి చెందిన పందిరి ఈశ్వరరావు తన అత్తమామలు దివంగత సేరు తుంబనాథం, గున్నమ్మల జ్ఞాపకార్థం వాషింగ్ మెషిన్‌ను వితరణగా గురువారం అందజేశారు. ఆశ్రమంలో ఉన్న వయోవృద్ధుల మౌలిక సదుపాయాల దృష్ట్యా దీన్ని అందించినట్లు పేర్కొన్నారు. ఆయనకు ఆశ్రమ నిర్వాహకులు ధన్యవాదాలు తెలిపారు.



వితరణగా అందజేసిన వాషింగ్ మెషిన్